ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనది

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్
- ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం
- అవగాహన ర్యాలీలు, మానవహారాలు

గద్వాలలో ఓటరు దినోత్సవ ర్యాలీ ప్రారంభిస్తున్నకలె క్టర్ సంతోష్

గద్వాల, జనవరి 25 : ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు సజావుగా సాగాలంటే ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, 18ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ సంతోష్ యువతకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తా నుంచి పాత బస్‌స్టాండ్, రాజీవ్‌చౌక్ వరకు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం అవగాహన ర్యాలీ ఏర్పాటు చేయగా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి కలెక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రజాస్వామ్యంపై విస్వాసంతో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కులం, మతం, వర్గం, భాష ప్రాంతంతో సంబంధం లేకుండా నిర్భయంగా ఓటు హక్కు ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటరు హెల్ప్‌లైన్ డౌన్‌లోడ్ చేసుకొని అర్హులైనా ప్రతిఒక్కరూ అందులో ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాసులు, అపూర్వచౌహాన్, ఆర్డీవో చంద్రకళ, అధికారులు ఆనంద్, నర్సింహ, చెన్నమ్మ, వెంకటేశ్వర్లు, గోవింద్‌నాయక్ పాల్గొన్నారు.

అలంపూర్ మండలంలో..

అలంపూర్, జనవరి 25: పట్టణంలో తాసీల్దార్ మంజుల ఆధ్వర్యంలో విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా రాజకీయ పార్టీ నేతలు ఓటరు దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లకార్డులు ప్రదర్శించారు. తాసీల్దార్ కార్యాలయం నుంచి పురవీధుల్లో ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో ఎంఈవో అశోక్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

అయిజ మండలంలో..

అయిజ, జనవరి 25: పట్టణంలోని తాసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ షాహిదా బేగం ఆధ్వర్యంలో ఓటుహక్కుపై ప్రతిజ్ఞ చేశారు. అలాగే జెడ్పీహెచ్ఎస్ బాలురలో హెచ్ఎం రాములు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఓటుహక్కుపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నాయబ్ తాసీల్దార్ విమోచన్, ఆర్ఐలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి మండలంలో..

వడ్డేపల్లి, జనవరి 25: శాంతినగర్‌లో తాసీల్దార్ జ్యోతి ఆధ్వర్యంలో విద్యార్థులు ఓటరు దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో మానవహారంగా నిలబడి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ ఆంజనేయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఇటిక్యాల మండలంలో..

ఇటిక్యాల జనవరి 25: మండల కేంద్రంలో రెవెన్యూ అధికారులు, బీఎల్‌వోలు, విద్యార్థులు స్థానిక జెడ్పీహెచ్ఎస్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. అలాగే తాసీల్దార్ కార్యాలయ ఆవరణలో తాసీల్దార్ నరేందర్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ అజిత్‌కుమార్, ఆర్ఐ భీంసేన్‌రావు, పీఎస్ నాగరాజు పాల్గొన్నారు.

ఉండవెల్లి మండలంలో..

ఉండవెల్లి, జనవరి 25: మండల కేంద్రంలో తాసీల్దార్ వెంకట్రావ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఓటరు దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ఎంపీవో పద్మమ్మ, ఉపాధ్యాయులు, బీల్‌వోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, జనవరి 25 : మండలంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని తాసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో కృష్ణయ్య గురువారం రివెన్యూ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే మండలకేంద్రంలోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించి కొత్తగా ఓటు హక్కు వచ్చిన వారి ఎపిక్ కార్డులను పంపిణీ చేశారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపాల్ రమేశ్ లింగం ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

వీపనగండ్ల మండలంలో..

వీపనగండ్ల, జనవరి 25 : జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురష్కరించుకొని గురువారం తాసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో కతలప్ప ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పాఠశాల, కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఆవరణలో మానవహారం నిర్వహించారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం, జనవరి 25 : జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో తాసీల్దార్ అబ్రహం లింకన్ ప్రజాప్రతినిధులతో కలిసి గురువారం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, మార్కెట్ చైర్మన్ శ్రావణ్‌కుమార్ రెడ్డి, ఎంపీడీవో నాగేంద్రం, ఎస్సై మురళి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూరు, జనవరి 25 : మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని తాసీల్దార్ రాజు ఆధ్వర్యంలో గురువారం బీఎల్‌వోలు, జూనియర్ కళాశాల, ఎం.వీ.రామన్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి అందరికీ అవగాహన కల్పించారు. అంతకుముందు విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ఓటుహక్కు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కమిషనర్ నాగరాజు, నాయబ్ తాసీల్దార్ చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

అమరచింత మండలంలో..

అమరచింత, జనవరి 25 : తాసీల్దార్ షేక్‌చాంద్‌పాషా ఆధ్వర్యంలో జెడ్పీపాఠశాల విద్యార్థులతో కలిసి రెవెన్యూ సిబ్బంది పట్టణంలో గురువారం ర్యాలీ నిర్వహించారు.

పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, జనవరి 25 : మండల కేంద్రంలో ఎంపీపీ రఘుప్రసాద్, తాసీల్దార్ కిషన్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని తాసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ మీదుగా జెడ్పీ ఉన్నత పాఠశాల వరకు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీటీ తిరుపతయ్య, ఎంఈవో జయశంకర్,మాజీ జెడ్పీటీసీ వెంకటస్వామి పాల్గొన్నారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, జనవరి 25 : జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జెడ్పీచైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో కొత్తకోట పట్టణంలోని గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమానిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డె శ్రీనివాసులు, అయ్యన్న, శ్యామ్‌కుమార్, పద్మా నెహ్రూ, వాసుదేవారెడ్డి, కృష్ణయ్యగౌడ్ పాల్గొన్నారు.

చిన్నంబావి మండలంలో..

చిన్నంబావి, జనవరి 25 : మండలకేంద్రంలో తాసీల్దార్ ఎం.డీ ఇక్బాల్ ఆధ్వర్యంలో మండల కేంద్రం నుంచి విద్యార్థులతో కలిసి రెవెన్యూ సిబ్బంది వాల్మీకి చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీటీ శ్రీనివాస్, ఎంపీవో రామస్వామి, ఆర్ఐ పాల్గొన్నారు.

ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, జనవరి 25 : మండలకేంద్రంలో తాసీల్దార్ పాండునాయక్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి రెవెన్యూ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేసి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీటీ పరమేశ్, ఆర్ఐ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

గట్టు మండలంలో..

గట్టు, జనవరి 25 : మండల కేంద్రంలో తాసీల్దార్ ధనుంజయ ఆధ్వర్యంలో గురువారం పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద తాసీల్దార్ వారితో ప్రతిజ్ఞ చేయించి మానవహారం నిర్వహించారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్‌పవార్
- కలెక్టరేట్ నుంచి బైక్ ర్యాలీ

వనపర్తిలో బైక్ ర్యాలీ ప్రారంభిస్తున్నకలె క్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి, జనవరి 25 : రాజ్యాంగంలో 18ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని, ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తేజస్‌నంద లాల్ పవార్ పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని కలెక్టర్, అదనపు కలెక్టర్లు గురువారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా జాతీయ పతాకాలు పట్టుకొని బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు స్వయంగా బుల్లెట్ బండ్లను నడుపుతూ నాయకత్వం వహించారు. బైక్ ర్యాలీలో అన్ని ప్రభుత్వశాఖల ఉద్యోగులు పాల్గొన్నారు. కలెక్టరేట్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్, ఇందిరా పార్కు,రాజీవ్ చౌక్ మీదుగా సాగింది. అనంతరం కలెక్టరేట్‌లో ఎన్నికల స్వీప్ యాక్టివిటీపై ఏర్పాటు చేసి ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిఒక్కరూఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఓటరు అవగాహన ఫోరమ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నథింగ్ లైక్ ఓటింగ్.. ఐ వోట్ ఫర్ షూర్ అనేది ఈ సారి ఎన్నికల థీమ్‌గా చదివి వినిపించారు. అంతకుముందు అదనపు కలెక్టర్లు మాట్లాడారు. ప్రతి ఓటరు తన ఓటును వినియోగించుకోవాలని, అలాగే అనంతరం 18ఏండ్లు నిండి కొత్తగా ఓటు హక్కువచ్చిన వారికి, సీనియర్ సిటిజన్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో ఓటరు ప్రతిజ్ఞను కలెక్టర్ చేయించారు. డ్రాయింగ్ ,పాటలు,వ్యాసరచన తదితర పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి కలెక్టర్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

వనపర్తి పట్టణంలో..

వనపర్తి టౌన్, జనవరి 25 : జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలో ఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటర్ల ప్రతిజ్ఞను ప్రిన్సిపాల్ సురేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గాయత్రి వృత్తి విద్య కళాశాలలో విద్యార్థులకు ఓటరు ప్రాధాన్యతపై వ్యాసరచన, భారత రాజ్యాంగం ప్రాముఖ్యత అనే అంశంపై ఉపన్యాస పోటీలను ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకట ప్రసాద్, ఎన్ఎస్ఎస్ అధికారులు మంజుల, రూపలక్ష్మి, ప్రకాశ్‌బాబు, గాయత్రీ కళాశాల అధ్యాపకులు మల్లికార్జున్, నిరంజన్‌వలీ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, జనవరి 25 : పెబ్బేరు పట్టణంలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, కమిషనర్ ఆదిశేషు ప్రజలతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అధికారులు తదితరులు ఉన్నారు.

కొత్తకోటలో ర్యాలీలో పాల్గొన్నజెడ్పీచైర్మన్‌లో క్‌నాథ్‌రెడ్డి

వనపర్తిలో కొత్త ఓటర్లను సన్మానిస్తున్నకలె క్టర్ తేజస్ నందలాల్ పవార్

ఉండవెల్లిలో ర్యాలీ తీస్తున్న విద్యార్థులు, అధికారులు

పెబ్బేరుము న్సిపాలిటీలో ప్రతిజ్ఞ చేస్తున్నము న్సిపల్‌చైర్ పర్సన్,వైస్ చైర్మన్

ఇటిక్యాలలో ప్రతిజ్ఞచేయి స్తున్న తాసీల్దార్‌న రేందర్

ఆత్మకూరు గాంధీచౌక్‌లో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు

జెండాపండుగ ఏర్పాట్ల పరిశీలన

గద్వాల, జనవరి 25 : పరేడ్‌మైదానంలో గణతంత్ర దినోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం పరేడ్ మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేడుకలను తిలకించడానికి వచ్చే ప్రజలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, ఆర్డీవో చంద్రకళ, డీఆర్‌డీవో ఉమాదేవి, ఆర్‌అండ్‌బీ అధికారులు తదితరులు ఉన్నారు.

పరేడ్ రిహార్సల్స్ పర్యవేక్షణ

గద్వాల అర్బన్, జనవరి 25 : గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని పీజేపీ కార్యాలయం ఆవరణలో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన పరేడ్ రిహార్సల్స్‌లను ఎస్పీ రితిరాజ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్ట భద్రతలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవి ఉన్నారు.

ప్రలోభాలకు లోను కావొద్దు

గద్వాల అర్బన్, జనవరి 25 : 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు ఎస్పీ రవి పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఓటుపై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు.

డబుల్ పేరుతో కుచ్చుటోపి

- ఆన్‌లైన్‌లో రూ.3.45లక్షల అపహరణ

కొత్తకోట, జనవరి 25 : డబ్బు రెట్టింపు అవుతుందని ఆన్‌లైన్‌లో లింక్‌ను పంపి ఒక వ్యక్తి నుంచి సైబర్ నేరగాళ్లు రూ.3.45లక్షలు కాజేశారు. ఎస్సై మంజునాథ్‌రెడ్డి కథనం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన నరేశ్‌కుమార్ అడ్డాకుల మండలంలోని సోలార్ ప్లాంట్‌లో పనిచేస్తూ కొత్తకోటలో నివాసం ఉంటున్నాడు. తక్కువ పెట్టుబడితో టెలిగ్రామ్ యాప్ ద్వారా ఎక్కువ మొత్తం సంపాదించవచ్చని అతడి సెల్‌ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. మేసేజ్ వచ్చిన నెంబర్‌కు ఫోన్ చేయగా ఇంటి దగ్గరే ఉంటూ రోజు రూ. 5వేల నుంచి 10వేలు సంపాదించవచ్చని నమ్మబలికి మొదటగా రూ. 150 నరేశ్‌కు పంపారు. అలాగే ఓ లింక్ కూడా పంపారు. ఈనెల 19వ తేదీన లింక్ ద్వారా రూ. 2000 గూగుల్ పే చేస్తే వారు తిరిగి నరేశ్‌కు రూ.2800 పంపారు. దీంతో నరేశ్ అదే రోజు రూ.65వేలు, మరుసటి రోజు రూ.1.80లక్షలు పంపాడు. అలాగే మరుసటి రోజు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టారు. ఇలా మొత్తం రూ.3.45లక్షలు వారి ఖాతాలో జమ చేశాడు. వారి ఎలాంటి సమాధానం రాకపోవడంతో తాను మోసపోయానని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

జీపీ భవనం ప్రారంభోత్సవం

కొత్తకోట, జనవరి 25 : మండలంలోని పాలెం నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని జెడ్పీచైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమానిక గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జెడ్పీచైర్మన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ. 20లక్షలతో గ్రామ పంచాయతీ భవనాన్ని పూర్తి చేసుకున్నామన్నారు. పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసి రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారన్నారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, సర్పంచ్ రాధమ్మ, వైస్ ఎంపీపీ వడ్డె శ్రీనివాసులు, సింగిల్‌విండో అధ్యక్షుడు వాసుదేవారెడ్డి, ఎంపీటీసీ నర్సన్న, రామకృష్ణారెడ్డి, గుంతమల్లేశ్, సంజీవులు, అయ్యన్న, కృష్ణయ్యగౌడ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

పాఠశాలకు డ్యూయల్ డెస్క్‌లు వితరణ

వనపర్తి టౌన్, జనవరి 25 : జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి రవిప్రకాశ్‌గౌడ్ డ్యూయల్ డెస్క్‌లను వితరణ చేశారు. గురువారం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతులమీదుగా పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1977-78 పూర్వ విద్యార్థులు ఎం.రవిప్రకాశ్‌రెడ్డి, గిరిష్‌కుమార్ విదేశాల్లో ఉంటూ వారు చదివిన పాఠశాలకు రూ.లక్ష విలువైన 25 డ్యూయల్ డెస్క్‌లను వితరణ చేయడం అభినందనీయమని, ఇతర పూర్వ విద్యార్థులకు వారు ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం తారాబాయి, ఎంపీపీ కిచ్చారెడ్డి, కౌన్సిలర్లు వెంకటేశ్, బ్రహ్మం, ఎన్‌సీసీ అధికారి నరేశ్, ఇతర ఉపాధ్యాయులు ఉన్నారు.

ఈద్గా నిర్మాణంలో అవినీతి జరగలేదు

- నిరూపిస్తే దేనికైనా సిద్ధం : మైనార్టీ నాయకులు

గద్వాల, జనవరి 25 : జెడ్పీ చైర్‌పర్సన్ అవగాహన లేకుండా ఈద్గా నిర్మాణంలో అవినీతి జరిగిందని ఆరోపించిందని ఇందులో వాస్తవం లేదని ఈద్గా కమిటీ చైర్మన్ ఖలీల్, గద్వాల పీఏసీసీఎస్ చైర్మన్ సుభాన్ అన్నారు. గురువారం వారు బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సహకారంతో ఈద్గా నిర్మాణం కోసం రూ.2.25 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. జరిగిన పనికి రూ.80లక్షల నిధులు విడుదల అయితే ఈద్గా నిర్మాణంలో రూ.80లక్షలు అవినీతి జరిగిందని ఆరోపించడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ఈద్గా పనుల్లో అవినీతి నిరూపిస్తే తమ పదవులకు రాజీనామా చేస్తామని నిరూపించక పోతే జెడ్పీచైర్ పర్సన్ తన పదవికి రాజీనామా చేస్తుందా అని సవాల్ విసిరారు. ఈద్గాపై రాజకీయం చేయవద్దని సూచించారు. మైనార్టీలపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. జెడ్పీచైర్‌పర్సన్‌గా నాలుగున్నర ఏండ్లుగా పదవి అనుభవిస్తుందని ఏనాడైనా ఈద్గా గురించి ఆమె పట్టించుకుందా అని ప్రశ్నించారు. సమావేశంలో మైనార్టీ నాయకులు కూరగాయల మహిమూద్, మజీద్, రెహమాన్, మోబిన్, రిజ్వాన్, మన్సూర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

జీపీ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

అలంపూర్, జనవరి 25: మండలంలోని ర్యాలంపాడు, జిల్లెలపాడులో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే విజయుడు గురువారం ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలాభివృద్ధికి బడ్జెట్‌ఆ మోదం

వనపర్తి, జనవరి 25 : ఈ ఏడాది గ్రంథాలయాలాభివృద్ధికి రూ.కోటిన్నర పైగా అంచనాతో బడ్జెట్‌ను ఆమోదించినట్లు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో గ్రంథాలయ మౌలిక సదుపాలయాల తోపాటు మంచి పుస్తకాలు, మరో 8 పబ్లిక్ రీడింగ్ రూమ్‌ల ఏర్పాటుపై అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయ సంస్థ కమిటీ సమావేశమై 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ 1.57,05,226 అంచనాతో బడ్జెట్‌ను ఆమోదించినట్లు తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 75లక్షలకు అంచనా బడ్జెట్‌కు ఆమోదం పొందగా సుమారుగా కోటి రూపాయిలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం కొత్తగా 8 పబ్లిక్ రీడింగ్ రూమ్‌లను గ్రంథాలయాలు లేని మండలాల్లో ప్రారంభించాలని సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు డీపీవో సురేశ్, డీపీఆర్‌వో సీతారామ్, ఆడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ సెక్రటరీ మనోజ్ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యను నివారించాలి

- మిషన్‌భగీరథ నీరందక అవస్థలు పడుతున్నాం
- జెడ్పీ సమావేశంలో అధికారులను ప్రశ్నించిన సభ్యులు

గద్వాల,జనవరి 25 : గట్టు మండల పరిధిలోని గొర్ల ఖాన్‌దొడ్డి, గద్వాల మండల పరిధిలోని శెట్టిఆత్మకూర్, కుర్వపల్లి గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నాయని వాటిని నివారించాలని సభ్యులు జెడ్పీచైర్మన్ సరిత అధికారులను కోరారు. గురువారం జెడ్పీ సమావేశ మందిరంలో జెడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించగా సమావేశానికి జెడ్పీచైర్‌పర్సన్‌తోపాటు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జెడ్పీసీఈవో కాంతమ్మ హాజరయ్యారు. అయితే సమావేశానికి గద్వాల నియోజకవర్గానికి చెందిన జెడ్పీవైస్ చైర్మన్ తోపాటు ముగ్గురు సభ్యులు, ఎంపీపీలు హాజరు కాలేదు. కేవలం అలంపూర్ నియోజకవర్గానికి చెందిన జెడ్పీటీసీలు,ఎంపీపీలు హాజరు కాగా గద్వాల నియోజకవర్గంలోని కేటీదొడ్డి జెడ్పీటీసీ రాజశేఖర్ సమావేశానికి హాజరయ్యారు. సమావేశం ప్రారంభం కాగానే ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు,ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు.అనంతరం సమావేశంలో మొదట విద్యుత్ సమస్య చర్చకు రాగా రాజోళి, ఉండవెల్లి గట్టు మండలం గొర్లఖాన్‌దొడ్డి గ్రామానికి కేవలం ఐదుగంటల కరెంట్ మాత్రమే వస్తున్నందున పంటలు ఎండి పోతున్నాయని 24 గంటల కరెంట్ వచ్చేలా చూడాలని ఎస్ఈ భాస్కర్ దృష్టికి తీసుక వచ్చారు. మల్దకల్ మండలంలో 13 గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం వల్ల మిషన్ భగీరథ నీళ్లు అందడం లేదని దీంతో పాటు తూంకుంట గ్రామానికి నీటి సరఫరా కావడం లేదని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రైతు బీమా విషయంలో వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కేటీదొడ్డి జడ్పీటీసీ సభ దృష్టికి తీసుకెళ్లారు. ఇరిగేషన్ శాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ జూరాలలో ప్రస్తుతం ఐదు టీఎంసీల నీరు ఉందని ఇందులో మిషన్ భగీరథ కోసం రెండు నుర టీఎంసీలు అవసరమని మిగతా వాటర్ ఉన్నప్పటికీ ఈ యాసంగిలో రైతులు సాగు చేసే పంటలకు నీరు ఇవ్వలేమని చెప్పారు. సమావేశంలో జెడ్పీటీసీలు, ఎంపీపీ రజితమ్మ, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు

అలంపూర్, జనవరి 25: జోగుళాంబ క్షేత్రంలో భక్తుల కోసం చేపట్టాల్సిన అభివృద్ధి పనుల కోసం ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు ఈవో పురేందర్‌కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ చిన్న కృష్ణయ్యనాయుడు పేర్కొన్నారు. గురువారం ఆలయాల్లో పరిసరాలను పరిశీలించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రస్తుతం ఉన్న క్యూలైన్లను టైల్ పైపులతో తయారు చేయాలని, జోగుళాంబ ఆలయంలో ఫ్లోరింగ్ పనులు చేపట్టాలని, యాగశాల వైశాల్య